# ప్రతీ సోమవారం మండల, జిల్లా స్థాయిలో పి.జి.ఆర్.ఎస్

## జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ




**గుంటూరు,పెన్ పవర్,ఆగస్టు 9:** సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల స్థాయిలోను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి అర్జీల వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. మీ కోసం వెబ్ సైట్‌హౌలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు నేరుగా సోమవారం నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు సమర్పించవచ్చని లేదా మీ కోసం వెబ్ సైట్‌హౌమీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించుకొని, అర్జీల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని సూచించారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఎన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# ఘనంగా ఆదివాసీదినోత్సవం

## జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ



**గుంటూరు, పెన్ పవర్,ఆగస్టు 9:** గుంటూరు కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. రహదారులు, తాగునీరు, విద్య, వసతిగృహాలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గిరిజనులు కోరిన రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, గిరిజన భవన్ వంటి సౌకర్యాలను త్వరగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం గిరిజన నాయకులను సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కేంద్ర మంత్రి పెమ్మసాని






**గుంటూరు, పెన్ పవర్, ఆగస్టు 9: :** గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని శంకరన్ మినీ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ దేశం, స్వాభిమానం కోసం ప్రాణత్యాగం చేసిన బిర్సా ముండా, అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన పోరాట యోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జన్‌మన్ పథకం, జలజీవన్ మిషన్ ద్వారా మారుమూల గిరిజన ప్రాంతాలకు రహదారులు, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మొదటి దశలో సుమారు 625 గ్రామాలకు రోడ్లు కల్పించామని, రెండో దశలో రూ.1,120 కోట్లతో రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. గిరిజనులు కోరిన రేషన్ కార్డులు, ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలు, గిరిజన్ భవన్ తదితర సౌకర్యాలను వీలైనంత త్వరగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గిరిజనులకు విద్య, వసతిగృహాలు, సంక్షేమ హాస్టళ్లలో అవసరమైన సౌకర్యాలపై తనకు, జిల్లా కలెక్టర్‌కు పూర్తి అవగాహన ఉందని, అందుబాటులో ఉన్న రూ.30 కోట్ల నిధులతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పెమ్మసాని తెలిపారు. నగరాలతో సమానంగా గ్రామాలు కూడా అభివృద్ధి చెందేలా పథకం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గిరిజనులు దేశ సంస్కృతి, సంప్రదాయాలకు వారసులని, వారి హక్కులు, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని గిరిజనులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎంపీ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ నీరు, భూమి, అడవిని నమ్ముకుని జీవిస్తున్న గిరిజనుల సంప్రదాయాలు నేటికీ కొనసాగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్--2047 లక్ష్యం దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు శ్రీను నాయక్, మేడా రామకృష్ణ, బాపట్ల ఏసుబాబు, చంద్రనాయక్, కట్ట వెంకటేశ్వర్లు, కే.కోటయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వందనాల దేవి, టీడీపీ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పుస్తక ప్రేమికుల దినోత్సవ కార్యక్రమం



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 09:** పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న బి.సి. హాస్టల్లో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ( గార్డ్స్) ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ పుస్తక ప్రేమికుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు జనవిజ్ఞానవేదిక ప్రచురించిన 'తెలుసుకుందాం' పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసి పిల్లలందరిచే చదివించారు. ఈ సందర్భంగా మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ బాల్యంలోనే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే జనవిజ్ఞానవేదిక డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత అజయబాబు మాట్లాడుతూ ప్రపంచంలో గొప్ప వ్యక్తులంతా పుస్తక పఠనం ద్వారానే గొప్పవారు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ లాలూ దాదా సాహెబ్ సేవా సమితి అధ్యక్షులు షేక్ సిద్ధాంతి కరిముల్లా, జెవివి రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ దార్ల బుజ్జిబాబు, హాస్టల్ వార్డన్ జి. కృపావతి , గార్డ్స్ కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, పొనుగుబాటి దావీదు, సభ్యులు షేక్ బాజీ, నలమాల దానయ్య తదితరులున్నారు.

# చిత్రాల్లో వెల్లివిరిసిన దేశభక్తి స్ఫూర్తి : జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ





**విజయవాడ, పెన్ పవర్,ఆగస్టు 9 :** 80 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్రైట్ మైండ్స్ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ వాణిజ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ బాపు మ్యూజియంలో ఆదివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావనతో పాటు సృజనాత్మకతను పెంపొందించేందుకు చిత్రలేఖనం వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు తమలోని కళా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు. పోటీల్లో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొని త్రివర్ణ పతాకం, జాతీయ నాయకులు, స్వాతంత్ర్య స్ఫూర్తి తదితర అంశాలను ప్రతిబింబించే చిత్రాలను రూపొందించారు. విద్యార్థుల వయస్సు, ప్రతిభ ఆధారంగా నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. పోటీల అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రముఖ వైద్యులు డాక్టర్ లయన్ వై.ఎస్. బాబు, బాపు మ్యూజియం కమిషనర్ సురేష్ బాబు, ఠాగూర్ స్మారక గ్రంథాలయ అధికారిణి కె. రమాదేవి, యుపిపిఎస్ ఫ్యాకల్టీ చంద్రిక, లయన్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీమన్నారాయణ, ప్రభ, పూర్ణిమ తదితరులు బహుమతులు, సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందించారు.

# గూడూరులో ఇంటింటికీ 'రెండేళ్ల నమ్మకం



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 9:** గూడూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మరియు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా డోర్ టు డోర్ టిడిపి కార్యక్రమాన్ని గూడూరులో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే "రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి" కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేశారు.సూపర్ సిక్స్, అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పెంపు, అన్నదాత సుఖీభవ వంటి కీలక సంక్షేమ పథకాలతో పాటు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కూటమి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతన రామోజీ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, మండల టిడిపి కార్యదర్శి యారా ప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్స్ రాసంశెట్టి దుర్గారావు, బేతాళ స్వామి, కూటమి నాయకులు అమరారపు సుబ్బారావు, గొరిపర్తి బుచ్చిరాజు, శీలం పవన్ కళ్యాణ్, శాత కుమారస్వామి, కొలుసు నరసింహారావు, బాదం వినోద్, తదితరులు పాల్గొన్నారు

# వ్యాపారాలకు ప్రోత్సాహం - యువతకు అవకాశాలు

## గుంటూరు అభివృద్ధికి మరో అడుగు




**గుంటూరు, పెన్ పవర్,ఆగస్టు 9:** గుంటూరులోని బండ్లమూడి గార్డెన్స్‌లో మూడు రోజులుగా జరుగుతున్న బీ2 ఎక్స్పో--2026 చివరి రోజు కార్యక్రమాలు వినూత్నంగా సాగాయి. వ్యాపార ప్రదర్శనలు, పారిశ్రామిక చర్చలకు మాత్రమే పరిమితం కాకుండా.. సమాజ సేవకు తమ జీవితాలను అంకితం చేసిన మహనీయులను స్మరించుకోవడం ద్వారా బీ2 ఎక్స్పో నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆగస్టు 7, 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ ఎక్స్పో చివరి రోజు కార్యక్రమం అధ్యక్షుడు కొమ్మమూరు శ్రీధర్ బాబు, కార్యదర్శి భీమవరపు హేమంత్ కుమార్, కన్వీనర్ రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ధృతి బి2 ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ హిందూ ఫార్మసీ కాలేజ్ చైర్మన్ జూపూడి రంగరాజుగాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఎక్స్‌పో ద్వారా గుంటూరులోని పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, చిన్న మరియు మధ్యతరహా సంస్థలకు తమ ఉత్పత్తులు, సేవలను పరిచయం చేసుకునేందుకు మంచి వేదిక లభించింది. స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడం యువతలో వ్యాపార ఆలోచనలను పెంచడం కొత్త అవకాశాలు, ఉపాధిని సృష్టించడం గుంటూరును మరింత ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యాల్లో భాగం. ఇలాంటి కార్యక్రమాలు రాబోవు రోజుల్లో మరిన్ని జరగాలని, గుంటూరులోని వ్యాపారవేత్తలు, మహిళా పారిశ్రామికవేత్తలు, యువ ఎంటర్‌ప్రెన్యూర్లు మరింతగా ఎదగాలని కోరుకుంటున్నామని తెలిపారు... వ్యాపారానికి వేదిక- సేవకు విలువ... మూడు రోజుల బీ2 ఎక్స్పో ముగింపు రోజున నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా వ్యాపారం, పారిశ్రామిక అభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని నిర్వాహకులు చాటి చెప్పారు. వ్యాపార విజయాన్ని మాత్రమే కాకుండా సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచన కూడా పారిశ్రామికవేత్తలు, యువతలో పెరగాలని ఈ కార్యక్రమం ద్వారా నిర్వాహకులు సందేశాన్ని అందించారు..శ్రీధర్ బాబు హేమంత్ సారథ్యంలో ప్రారంభమైన బీ2 ఎక్స్పో చివరి రోజు కార్యక్రమంలో కన్వీనర్ రవిశంకర్ ఏవి రమణమూర్తి వీరకుమార్ బద్రి కోటేశ్వరరావు బ్లూ క్రాస్ కుమార్ డాక్టర్ రమణ అన్నంరాజు వంశీ ఇతర కమిటీ సభ్యులు మరియు డాక్టర్ కాకాని పృథ్వీరాజు డాక్టర్ విజయభాస్కర్ సుందర్ రామశర్మ, బైరిశెట్టి మల్లికార్జునరావు, డాక్టర్ దీవి జయరాం ఎల్చూరి వెంకటేశ్వర్లు ఆడిటర్ బ్రహ్మం ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# టిడిపి శ్రేణుల ఇంటింటి ప్రచారం



**భట్టిప్రోలు, పెన్ పవర్ (ఆగస్టు, 09):** "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి 2" ఏళ్ల నమ్మకం, అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమం లో భాగంగా ఆదివారం మండలంలోని వెల్లటూరు గ్రామంలో టిడిపి శ్రేణులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సూచనలతో వేమూరు నియోజకవర్గం భట్టి ప్రోలు మండలం వెల్లటూరు క్లస్టర్ 9 చైర్మన్,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాస కుమార్ ఆధ్వర్యంలో గ్రామం నందలి 230 బూత్ లో పార్టీ రూపొందించిన కరపత్రాలను అందిస్తూ డోర్ టు డోర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పమిడిముక్కల సాంబశివరావు, గొట్టిపాటి కృష్ణారావు,కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, క్రాప రవికుమార్, ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా జరిగిన డీఎస్సీ

### రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్.గౌస్



**చిలకలూరిపేట ,పెన్‌పవర్, ఆగస్టు 09:** ఎన్నికల మేనిఫెస్టో హామీలో భాగంగా దాదాపుగా 16,348 పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది భర్తీ చేసింది. ఆదివారం 11 గంటలకు తన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు, లోకేష్ ల పెట్టుబడులు ఉద్యోగ నోటిఫికేషన్లతో యువతకు మంచి భవిష్యత్తు కల్పిస్తున్నారని అన్నారు. 2026 సంవత్సరంలో మరొక డిఎస్సి విడుదల చేస్తారని, అభ్యర్థులు సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ జన క్రాంతి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్.అలీ, వేములు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకపురం, పార్వతిపురం కాలనీల్లో పోలీసుల కార్డన్ సెర్చ్

**32 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు స్వాధీనం.. పత్రాలు పరిశీలించి వాహనాల అప్పగింత**

**ఇంట్లో 20 మద్యం సీసాలు సీజ్.. 70 మంది పోలీసులతో విస్తృత తనిఖీలు**



**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్ట్ 9:** బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ పర్యవేక్షణలో, చీరాల రూరల్ సీఐ ఆధ్వర్యంలో వేటపాలెం మండలంలోని వినాయకపురం, పార్వతిపురం కాలనీల్లో పోలీసులు ఆదివారం విస్తృతంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో పోలీసులు 32 మోటార్ బైకులు, 3 ఆటోలను తీసుకువచ్చి వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు ఉన్న వాహనాలను సంబంధిత యజమానులకు అప్పగించగా, పత్రాలు లేని వాహనాలపై నిబంధనల మేరకు చలనాలు విధించారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 20 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ విస్తృత తనిఖీల్లో చీరాల రూరల్ సీఐతో పాటు వేటపాలెం, చిన్నగంజాం, కారంచేడు ఎస్సైలు, సుమారు 70 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తనిఖీలు నిర్వహించి, ప్రజల భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు తెలిపారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కమిషనర్ కె.మయూర్ అశోక్




**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 09 :** ఆగస్ట్ 10వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# భట్టిప్రోలు మండల బిజెపి అధ్యక్షునిగా యం.శ్రీనివాసరావు



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 9 :** వేమూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ భట్టిప్రోలు మండల నూతన అధ్యక్షులుగా మురుగుడు శ్రీనివాసరావును ఎంపిక చేస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు నుండి ఉత్తర్వులు అందాయి.ఆదివారం బాపట్ల జిల్లా పార్టీ కార్యాలయంలో రమణారావు విలేకరులతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసి కీలక పార్టీగా ఆంధ్రప్రదేశ్ లో బిజెపిని నిలబెట్టాలని కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గాల వారీగా ప్రతి మండలంలోనూ కీలకంగా పార్టీ కార్యకలాపాలను నిర్వహిస్తూ క్రియాశీలకంగా పార్టీని నడిపిస్తున్న వారిని పార్టీలో ఉన్నత పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామన్నారు.అందులో భాగంగానే జిల్లాలోని ప్రతి మండలానికి మండల అధ్యక్షులను నియమించడం జరిగిందన్నారు. త్వరలో మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల కమిటీలు, గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి తరచూ పార్టీ సమావేశాల ద్వారా కేంద్రం నుండి వస్తున్న సంక్షేమ పథకాల నిధులు, వాటి వినియోగ తీరును ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మురుగుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి మహత్తర బాధ్యతను ఉంచినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు రమణారావుకు అదేవిధంగా తనకు ఈ పదవి దక్కటానికి కారణమైన సన్నిహితులు,పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

# యోగాతో ఆరోగ్యం మీ చేతుల్లోనే




**మచిలీపట్నం,పెన్ పవర్, ఆగస్టు 9 :** భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, పూర్వీకుల నుంచి సంక్రమించిన యోగాను నేడు ప్రపంచ దేశాలకు పరిచయం చేసి విశ్వవ్యాప్తం చేసిన ఘనత భారతదేశానికే దక్కిందని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు.మచిలీపట్నం 45వ డివిజన్ పరిధిలోని ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి యోగ పోటీలకు సంబంధించి కృష్ణా జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథిగా హాజరైన లంకిశెట్టి బాలాజీ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. "మీ ఆరోగ్యం మీ చేతిలో ఉంది" అనే నినాదం యోగా విషయంలో అక్షరసత్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోజులో కనీసం ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. యోగా, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం వల్ల అత్యున్నత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు శక్తి, ఉత్సాహం లభిస్తాయని అన్నారు. చిలకలపూడి సబ్ఇన్స్పెక్టర్ పద్మా మాట్లాడుతూ విద్యార్థులు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. నైతిక విలువలతో ఎదగడంతో పాటు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ప్రముఖ యోగా గురువు ముదిగొండ శాస్త్రి యోగా ప్రాముఖ్యతను వివరించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లావ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ ఇంచార్జ్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్, ఇండోర్ స్టేడియం జిల్లా క్రీడా అధికారి ఝాన్సీ, మానవతా స్వచ్ఛంద సంస్థ అవనిగడ్డ అధ్యక్షులు, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, యోగా శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల చిరకాల కోరికలే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత : కేంద్రమంత్రి పెమ్మసాని



**గుంటూరు, పెన్ పవర్,ఆగస్టు 9 :** దశాబ్దాలు మారుతున్నా అన్న నందమూరి తారక రామారావుపై ప్రజల అభిమానం, తెలుగుదేశం పార్టీపై కార్యకర్తల నమ్మకం ఏమాత్రం తగ్గలేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సిరిపురం గ్రామంలో టీడీపీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెన్షన్ డబ్బులతో ఎన్టీఆర్ విగ్రహానికి పునాది వేయడం ఆయనపై ప్రజలకు ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమన్నారు. ప్రజల చిరకాల కోరికలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సిరిపురంలో సుమారు రూ.3.80 కోట్లతో ఏర్పాటు చేస్తున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించామని, దీని ద్వారా 7 గ్రామాల్లోని సుమారు 7,000--8,000 కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. విద్యుత్ సరఫరా మెరుగుపడి రైతులకు వోల్టేజ్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. కొండవీడు--పేరేచర్ల నాలుగు లేన్ల రహదారి అభివృద్ధితో పాటు పేరేచర్ల జంక్షన్ నుంచి రాజధాని ప్రాంతానికి మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. అమరావతి అభివృద్ధితో స్థానికంగా చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో పది చెరువులను అభివృద్ధి చేయనున్నామని, వచ్చే ఏడాది మరో పది చెరువులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇందులో సిరిపురం పెద్ద చెరువును కూడా అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ వంటి సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. సిరిపురం ప్రజలు కోరుతున్న రహదారులు, విద్యుత్, మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని డా. పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. తనపై సిరిపురం ప్రజలు, టీడీపీ కార్యకర్తలు చూపుతున్న అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సీసీ కెమెరాలతో పోయిన బంగారు బ్రాస్లెట్ గుర్తింపు

**చాకచక్యంగా ఛేదించిన వేటపాలెం పోలీసులు**

**బాధితుడికి బ్రాస్లెట్ అప్పగింత**




**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్ట్ 9 :** సీసీ కెమెరాల ఆధారంగా పోగొట్టుకున్న బంగారు బ్రాస్లెట్‌ను గుర్తించి బాధితుడికి తిరిగి అప్పగించి వేటపాలెం పోలీసులు తమ విధి నిర్వహణలో చిత్తశుద్ధిని చాటుకున్నారు. గుంటూరుకు చెందిన యాగంటి మహేష్ ఈ నెల 7న చీరాల బీచ్‌కు ప్రీ వెడ్డింగ్ షూటింగ్ నిమిత్తం వచ్చారు. అనంతరం వేటపాలెం శివాలయంలో ఫొటోలు దిగిన ఆయన, వేటపాలెం సెంటర్‌లో కొబ్బరిబోండం తాగేందుకు ఆగారు. అక్కడి నుంచి వెళ్లిన కొద్దిసేపటికే తన చేతికి ఉన్న బంగారు బ్రాస్లెట్ కనిపించకపోవడంతో తిరిగి వేటపాలెం సెంటర్‌కు వచ్చి పరిసరాల్లో వెతికారు. బ్రాస్లెట్ లభించకపోవడంతో వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ ఆధ్వర్యంలో, చీరాల రూరల్ సీఐ పర్యవేక్షణలో వేటపాలెం ఎస్ఐ జనార్ధన్, పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. బ్రాస్లెట్ పోయిన ప్రాంతం చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా, ఓ వ్యక్తి బ్రాస్లెట్‌ను తీసుకున్నట్లు గుర్తించారు. అనంతరం సీసీ కెమెరాల ఆధారంగా అతని కదలికలను ట్రాక్ చేసి గుర్తించిన పోలీసులు, అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో సదరు వ్యక్తి బ్రాస్లెట్‌ను వెంటనే పోలీసులకు అప్పగించాడు. అనంతరం బ్రాస్లెట్ యజమాని యాగంటి మహేష్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, బంగారు బ్రాస్లెట్‌ను సురక్షితంగా ఆయనకు అప్పగించారు. పోగొట్టుకున్న విలువైన వస్తువును సీసీ కెమెరాల ఆధారంగా తక్కువ సమయంలోనే గుర్తించి తిరిగి అప్పగించిన వేటపాలెం పోలీసులపై బాధితుడు ప్రశంసలు కురిపించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్‌తో పాటు వేటపాలెం పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# హసీనా కుటుంబానికి న్యాయం జరిపి, భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా నిలుస్తాం : ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 09 :** ఇటీవల కారంపూడిలో హత్యకు గురి కాబడిన పట్టణం, వైయస్సార్ కాలనీకి చెందిన షేక్ హసీనా కుటుంబ సభ్యులను, వారి నివాస గృహం వద్ద తెలుగుదేశం పార్టీ నేతల బృందం కలిసి మృతురాలి తండ్రి షేక్ మస్తాన్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం తమ కుమార్తె ఏ విధంగా మిస్సింగ్ అవ్వడం జరిగిందో, తదుపరి తమ కుమార్తెను అత్యంత పాశవికంగా హత్య చేసి, పెట్రోల్ పోసి తగలబెట్టి తమ కుటుంబానికి తీరని అన్యాయం చేసిన నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చేసి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని హసీనా తండ్రి పార్టీ నేతలను కోరారు.

**ఫోన్ చేసి హసీనా కుటుంబీకులను పరామర్శించిన ప్రత్తిపాటి**

ఈ సందర్భంగా హసీనా తల్లి,తండ్రులతో మాజీ మంత్రివర్యులు,శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఫోన్ లో మాట్లాడటం జరిగింది. హసీనా హత్య కేసులో పాల్గొన్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, హసీనా కుటుంబానికి తప్పకుండా న్యాయం జరుగుతుందని, మృతురాలి తండ్రి మస్తాన్ కు తెలిపారు.నియోజకవర్గంలో ఏ ఆడబిడ్డకు అన్యాయం చేసినా సహించబోనని, పిల్లలను కష్టపడి చదివించి పెంచి,పెద్ద చేసేది ఇటువంటి ముష్కరులు చేసే దారుణాలకు బలి అయిపోవడానికి కాదని, హసీనా బంగారు భవిష్యత్తును చిదిమేసిన నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. అలాగే మృతురాలి కుటుంబానికి భవిష్యత్తులో అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హసీనా కుటుంబీకులను కలిసి పరామర్శించిన వారిలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ కరీముల్లా, నియోజకవర్గ పరిశీలికులు స్వాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు సమద్ ఖాన్, పట్టణ ఉపాధ్యక్షులు మల్లి బాబు, అజాహరుద్దీన్,జానీ భాషా,సయ్యద్ రఫీ,షేక్ అబ్దుల్లా, అల్లాభక్షు,ఏడ్లూరి రంగా, మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాల మృతవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

**11న దగ్గుబాడులో 29వ సంస్మరణ సభ.. కరపత్రం ఆవిష్కరణ**



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 9 :** మాల మృతవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ నెల 11వ తేదీ మంగళవారం సాయంత్రం 4 గంటలకు కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామంలోని నారాయణ ప్రాంగణంలో 29వ మాల మృతవీరుల సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు దళిత సంఘాల ఐక్యవేదిక, మాల సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. సంస్మరణ సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం చీరాల ముక్కోణం పార్కు సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో పులిపాటి బాబురావు పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులిపాటి బాబురావు మాట్లాడుతూ.. మాల మృతవీరుల త్యాగాలను స్మరించుకోవడం, వారు ఆశించిన సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం నిరంతరం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మృతవీరుల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంస్మరణ సభకు దళిత, మాల సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చప్పిడి వెంగళరావు, కృపా, మేడికొండ విద్యాసాగర్, చప్పిడి ప్రీతం, కాకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాగునీటి కోసం వైసీపీ నిరసన ర్యాలీ




**పెడన, పెన్ పవర్, ఆగస్టు 9 :** సాగునీటి సమస్య పరిష్కారానికి డిమాండ్ చేస్తూ పెడన పట్టణంలో సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పెడన పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఉదయం 9 గంటలకు నిరసన ర్యాలీ ప్రారంభం కానుందని తెలిపారు.సాగునీటి కోసం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ నిరసన కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఉప్పాల రాము కోరారు.

# డీఎస్సీ అక్రమాలపై నేడు చీరాలలో వైసీపీ నిరసన ర్యాలీ

**సీబీఐ విచారణకు డిమాండ్..**

**మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని నినాదం**

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి వెంటనే విడుదల చేయాలని డిమాండ్**



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 9:** డీఎస్సీ నియామకాల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ చీరాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు (సోమవారం) నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటలకు ఈ ర్యాలీ ప్రారంభం కానుంది. చీరాల గడియార స్తంభం వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహం నుంచి రైల్వే స్టేషన్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్రంగా సీబీఐ విచారణ చేపట్టాలని, ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరుతున్నారు. ఈ నిరసన ర్యాలీలో చీరాల నియోజకవర్గంలోని వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది.

# పేదలకు వైద్య భరోసా.. సీఎం సహాయనిధి

**82 మంది లబ్ధిదారులకు రూ.31.19 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి: ఎమ్మెల్యే ఏలూరి**




**పర్చూరు, పెన్ పవర్, ఆగస్టు 9 :** అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. తన సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం పర్చూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. మొత్తం రూ.31,19,396 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిధి కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యం చేయించుకోలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసా కల్పిస్తోందన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

# పులుల ప్రాణాలపై ఉన్న ప్రేమ దళితులపై ఎందుకు లేదు?

## దళిత మంత్రులకు చిత్తశుద్ధి లేకపోతే మార్చాలి
## ముఖ్యమంత్రి చంద్రబాబుకు దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 9:** పులుల ప్రాణాలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చూపుతున్న శ్రద్ధ, రాష్ట్రంలోని దళితుల సంక్షేమం, రక్షణపై దళిత మంత్రులకు కనిపించడం లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు విమర్శించారు. దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులు, హత్యలు, పోలీసు వేధింపుల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం దళిత మహాసభ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జలియన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడుతూ.. ఇటీవల నల్లమల అటవీ ప్రాంతంలో పులి మరణంపై ప్రభుత్వం స్పందించిన తీరును ప్రస్తావించారు. పులిని చంపిన వారిపై చర్యలకు ఆదేశాలు ఇస్తున్న ప్రభుత్వం.. దళితులపై దాడులు, హత్యలు జరిగినప్పుడు అదే స్థాయిలో స్పందించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై దాడులు జరిగిన సందర్భాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ హత్యలు, అత్యాచార కేసుల్లో బాధిత కుటుంబాలకు చట్టప్రకారం అందాల్సిన పరిహారం, పునరావాస చర్యలు కూడా సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు చట్టప్రకారం భూమి, ఇంటి స్థలాలు, పరిహారం అందించడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రాజధాని ప్రాంతంలోని గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోనూ ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ కేసుల ఫైళ్లు ముందుకు కదలడం లేదని ఆరోపించారు. విజయవాడకు చెందిన క్రాంతికుమార్ మాదిగ ఘటనను ప్రస్తావిస్తూ.. పోలీసు వేధింపులకు గురై యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కర్నూలు జిల్లాలో మాల గంగమ్మ పోలీసు కస్టడీలో మృతి చెందిన ఘటనపైనా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, పోలీసు వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రస్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కఠినంగా అమలు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలకు తగిన నిధులు తీసుకురావడంలో, రక్షణ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ దళిత మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి, హోంమంత్రి అనిత, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణిలను ప్రభుత్వం మార్చాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండేళ్లకే మంత్రివర్గంలో మార్పులు చేసి పాలనను ప్రక్షాళన చేసిన విషయాన్ని కూటమి ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. దళితులు, గిరిజనుల సంక్షేమం, రక్షణకు ప్రాధాన్యతనిచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవికుమార్, గోగ్రెముచ్చు ఏలీయా, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# పసుమర్రు గ్రామంలో ఘనంగా రెండేళ్ల పాలన కార్యక్రమం

## సంక్షేమం - అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: నాయకులు



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, ఆగస్టు 09 : పసుమర్రు :** చిలకలూరిపేట మండలంలోని పసుమర్రు గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రెండేళ్ల పాలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ఆడక స్వాములు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, చిలకలూరిపేట మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కో క్లస్టర్ ఇంచార్జీ గద్దె పున్నయ్య చౌదరి, క్లస్టర్ ఇంచార్జీ గంజి శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బడుగు జాకబ్ రాజు, యూనిట్ ఇంచార్జీ చెన్నంశెట్టి సాంబశివరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొడవలి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు గడిపూడి దశరథ రామయ్య, మర్రి శ్రీనివాసరావు, పాలడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పాలన సాగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలకు తిరిగి ఊపిరి పోసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, ఉద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర, సాగుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. "ప్రజల ప్రభుత్వం--ప్రజల కోసం పాలన" అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు అన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలు చూపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లోనే ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హక్కులు, అభ్యున్నతికి సమిష్టి కృషి అవసరం

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ఎమ్మెల్యే మాలకొండయ్య, కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**బాపట్ల, పెన్ పవర్,ఆగస్టు 9 :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివారం బాపట్ల కలెక్టరేట్ ఆవరణలోని ఈటీసీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్‌తో కలిసి గిరిజన నాయకులు, అధికారులు గిరిజన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం తదితర అంశాలపై కార్యక్రమంలో చర్చించారు. గిరిజన సమాజం అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని అధికారులు, గిరిజన నాయకులు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఆర్డీఓ ఏ. హరికుమార్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, బీసీ సంక్షేమం, ఇన్‌చార్జి గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి శివలీల, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ. లక్ష్మి, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పద్మావతి, ఎస్‌ఎస్‌ఏ పీఓ శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డీడీ సత్యనారాయణతో పాటు వివిధ గిరిజన సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి పట్టభద్రుల సంఘం చేయూత

## బీటెక్ విద్యకు బలహీనవర్గాల బాలికలకు రూ.15 వేల ఆర్థిక సాయం



**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 9 :** బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు పట్టభద్రుల సంఘం అండగా నిలిచింది. వేటపాలెం మండలం ఆమోదగిరి పట్టణానికి చెందిన ఉమ్మిటి దివ్య, ఉమ్మిటి మౌనికలు పాలిటెక్నిక్ విద్యను పూర్తి చేసి బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందారు. అయితే అనారోగ్య కారణాలతో తండ్రిని కోల్పోయిన ఈ విద్యార్థినులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పట్టభద్రుల సంఘాన్ని సహాయం కోరారు. స్పందించిన సంఘం ప్రతినిధులు వారి విద్యాభ్యాసానికి చేయూతగా రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు తమ వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకిగా మారకూడదని, ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.ఎల్. ప్రసాద్, సభ్యులు నాగరాజు, గుడుమూటి శేఖర్‌బాబు, ప్రత్తి శరత్‌బాబు, విద్యార్థుల పెద్దనాన్న ఉమ్మిటి శ్రీనివాసరావు, బాబాయి ఉమ్మిటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో బైక్ నడుపుతూ ఆటోను ఢీకొట్టిన యువకుడు

## తీవ్రంగా గాయపడిన యువకుడిని ఆటోలో ఆసుపత్రికి తరలించిన పోలీసులు



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 09 :** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గంగన్నపాలేనికి చెందిన గోపి అనే యువకుడు మద్యం మత్తులో మితిమీరిన వేగంతో బైక్‌పై వెళ్తూ ఓ ఆటోను బలంగా ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద తీవ్రతకు బైక్‌పై ఉన్న గోపి గాల్లో పల్టీలు కొడుతూ రోడ్డుపై పడిపోయాడు. ఈ ఘటనలో అతడి కాలు, వెన్నెముకకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం.సమాచారం అందుకున్న చిలకలూరిపేట టౌన్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్ కోసం ఎదురుచూడకుండా క్షతగాత్రుడిని వెంటనే ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. పోలీసుల సమయస్ఫూర్తిని స్థానికులు అభినందించారు. ఇదిలా ఉండగా ఎన్టీఆర్ కాలనీ సమీపంలో రహదారి ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిని విస్తరించడంతో పాటు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బీజేపీ.

## ఆర్ఎస్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలి.
## పి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరాయుడు పిలుపు



**కడప ఆగస్టు 9. :** 1942 ఆగస్టు 8న ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక కీలక మైలురాయి అని అదే ఉద్యమ స్ఫూర్తితో నేటి విద్యార్థులు యువత పోరాటం చేయాలనీ పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు అన్నారు. కడప నగరం ప్రకాష్ నగర్ లోని బాలుర హాస్టల్ వద్ద ఆర్ వై ఆఫ్, పి ఎస్ యు ఆధ్వర్యంలో పోస్టర్స్ తో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విదేశీ పాలకులను దేశం విడిచి వెళ్లాలని ప్రజలు ఐక్యంగా చేసిన ఆ ఉద్యమం స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచింది. నేడు ఆ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ దేశంలో రాజ్యాంగ విలువలు, లౌకికత, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు . విద్య, ఉపాధి, ప్రజా రంగ సంస్థలు, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలను ప్రజాస్వామ్య బద్ధంగా వ్యతిరేకించాలని పిలుపునిస్తున్నాము. దేశ ఐక్యత, సామాజిక సామరస్యం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులు ప్రజాస్వామ్య మరియు శాంతియుత పోరాటాల్లో భాగస్వాములు కావాలి. పేర్కొంటున్నాము. అలాగే నేటి విద్యా వ్యతిరేక విదానలను అవలంనిస్తున్న బీజేపీ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ యు జిల్లా కార్యదర్శి గోపి నాయకులు రాంచరణ్, అనిల్‌ఆర్ వై ఆఫ్ నాయకులు పవన్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులతో ఉద్యమాలు ఆపలేరు : కామనురు శ్రీనివాసులురెడ్డి

## ఏపీజెన్‌కో ఆర్టీపీపీ యాజమాన్యం జారీ చేసిన చట్టవిరుద్ధ సర్క్యులర్ మెమో 507/26ను వెంటనే ఉపసంహరించుకోవాలి : సిఐటియూ డిమాండ్



**కడప: సిటీ ఆగస్టు 9 :** కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యు.ఈ.ఈ.యు - బి-1829) డిమాండ్ చేశాయి. కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలోని డాక్టర్ ఎం.వి.ఆర్. రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్టీపీపీ) యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల రాజ్యాంగ, కార్మిక హక్కులను కాలరాస్తూ జారీ చేసిన సర్క్యులర్ మెమో నెం. 507/26 (తేదీ: 08-08-2026)ను వెంటనే ఉపసంహరించుకోవాలని సి మరియు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (యు.ఈ.ఈ.యు - బి-1829) డిమాండ్ చేశారు. ?ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరగనున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఆర్టీపీపీ యాజమాన్యం కుట్ర పన్నుతోందని ఆయన విమర్శించారు. కార్మికులను పరిశ్రమ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లనివ్వకుండా బంధించడం, సెలవులు నిరాకరించడం, ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరింపులకు గురిచేయడం అత్యంత అప్రజాస్వామికమని మండిపడ్డారు. ??రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన: భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం కార్మికులకు ఉన్న ప్రశాంత నిరసన హక్కును కాలరాయడం పూర్తిగా చట్టవిరుద్ధం. ?బలవంతపు చాకిరీ శిక్షార్హమైన నేరం: కార్మికుల ఇష్టానికి విరుద్ధంగా బలవంతంగా పని చేయించడం వెట్టి చాకిరీ (రద్దు) చట్టం, 1976 ప్రకారం శిక్షార్హమైన నేరం. ?చట్టపరమైన చర్యలు: ఆర్టీపీపీ యాజమాన్యం ఈ అక్రమ సర్క్యులర్‌ను తక్షణమే వెనక్కి తీసుకోకపోతే కడప జిల్లా లేబర్ కమిషనర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేస్తాం. ?యాజమాన్యం ఎన్ని ఆంక్షలు విధించినా, బెదిరింపులకు దిగినా కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజేషన్ పోరాటంలో భాగంగా ఆగస్టు 10న తలపెట్టిన "చలో విజయవాడ" కార్యక్రమం జరిగి తీరుతుందని శ్రీనివాసులురెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్లీనరీని జయప్రదం చేయండి

## జాతీయ కన్వీనర్ జాల జయవర్ధన్ పిలుపు




**కడప ఆగస్టు 9 :** ఈ నెల 24, 25 తేదీల్లో నెల్లూరు నగరంలో నిర్వహించనున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఏఐఎస్‌బీ జాతీయ కన్వీనర్ జాల జయవర్ధన్ పిలుపు నిచ్చారు. ఆదివారం కొండాయపాలెం గేట్ వద్ద సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహంలో ప్లీనరీ కరపత్రాలను ఆయన, జాతీయ కమిటీ సభ్యులు వి.వి.ఎస్. చైతన్య, రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిం చేందుకు ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యావ్యతిరేక విధానాలను విడనాడాలని, జీవో నెంబర్ 77 రద్దు హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, వార్డెన్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు వారిని సన్నద్ధం చేసేందుకు నిర్వహిస్తున్న ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# నర్రెడ్డి సునీతమ్మ కు 'వివేకా' కేసు కన్నా వై.ఎస్ కుటుంబాన్ని దెబ్బ తీసేందుకే ప్రాధాన్యత.

'వివేకా'ను తనే స్వయంగా చంపానంటున్న దస్తగిరికి బెయిల్ పిటీషన్ ను ఎందుకు అడ్డు కోలేదు.

నర్రెడ్డి శివప్రకాష్ రెడ్డి చెప్పేంతవరకు 'వివేకా' చనిపోయిన విషయమే తెలియని అవినాష్ ముద్దాయా?

రాష్ట్రపతికి లేఖ వ్రాసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు కావు సునీతమ్మా.

నర్రెడ్డి సునీతమ్మపై విరుచుక పడ్డ వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం.



**చాపాడు: ఆగస్టు 9:** మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి కుమార్తె డా॥ నర్రెడ్డి సునీతమ్మ కు తన తండ్రి 'వివేకా' హత్యకేసులో వాస్తవాలను వెలికి తీయడం కన్నా వై.ఎస్. జగన్, వై.ఎస్.అవినాష్, వై.ఎస్. కుటుంబాన్ని దెబ్బతీయడానికి,విషం చిమ్మడానికే అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమవుతోందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి,కమలాపురం నియోజక వర్గం పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. చాపాడు లో ఆదివారం సాయత్రం రెడ్యం విలేకరుల తో మాట్లాడుతూ సీబీఐ విచారణ పూర్తి అయ్యిందని, ఛార్జ్ షీట్ కూడా వేశామని సీబీఐ ఉన్నతాధికారులు ఒకవైపు,వై.ఎస్. జగన్, వై.ఎస్.భారతమ్మ లకు 'వివేకా' హత్య కేసులో అసలు సంబంధమే లేదని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోవైపు స్పష్టంగా చెప్పినప్పటికీ వచ్చే ఎన్నికల వరకు 'వివేక' హత్య కేసును తెలుగు టి.వి.సీరియల్ లా పొడిగించి రాజకీయంగా వై.ఎస్.జగన్ కుటుంబాన్ని దెబ్బతీసేందుకు, సునీతమ్మ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కు లేఖ వ్రాశారని ఆయన విశదీకరించారు.నిజంగా సునీతమ్మ కు 'వివేకా' కేసులో అసలు హంతకులను వెలికితీసి శిక్షించాలని ఉందో? లేక పోతే రాజకీయ రంగు పులిమి వై.ఎస్. కుటుంబాన్ని దెబ్బతీసేందుకు వై.ఎస్.జగన్ ప్రత్యర్థి లతో చేతులు కలిపారో?చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. 'వివేకా' హత్యకేసులో సునీతమ్మకు నిజంగా చిత్తశుద్ధి ఉంటె 'వివేకా' ను తనే స్వయంగా చంపానని చెబుతున్న డ్రైవర్ షేక్ దస్తగిరి ముందస్తు బెయిల్ ను వ్యతిరేకిస్తూ ఎందుకు కౌంటర్ వేయలేదో? చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కానీ... ఎన్నికల్లో మాత్రం పీసీసీ చీఫ్ షర్మిలమ్మ తో కలసి సునీతమ్మ వై.ఎస్.జగన్ కుటుంబాన్ని దెబ్బతీసేందుకు ఏమి ఆశించి విషం చిమ్మారో ? రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.'వివేకా' కేసుల కోసం సునీతమ్మ పెట్టిన,దస్తగిరి కేసుల కోసం పెట్టుకున్న, చంద్రబాబు కేసులు వాదిస్తున్న ప్రముఖ న్యాయవాది సిద్దార్థ లూథ్ర నే అందరికీ ఒకే న్యాయవాది అని దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి తిరుమల వెంకటేశా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. 'వివేకా' చనిపోయినప్పుడు 'వివేకా' రాసినట్లు చెబుతున్న లెటర్ ను 'వివేకా' పి. ఎ. మూలె కృష్ణా రెడ్డికి చెప్పి లెటర్ ను బైట పెట్టకుండా దాచి ఉంచాలని సునీతమ్మ భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎందుకు చెప్పారో? చెప్పాలని డిమాండ్ చేస్తూ ఇదే ఈ కేసులో కీలకమైన సాక్ష్యమని ఆయన తేల్చి చెప్పారు.'వివేకా' కు స్వయంగా భావమరిది అయిన నర్రెడ్డి శివప్రకాష్ రెడ్డి చెప్పేంత వరకు కడప ఎంపి వై.ఎస్. అవినాష్ రెడ్డికి 'వివేకా' హత్య విషయం తెలియదని అలాంటి వ్యక్తి 'వివేకా! కేసులో ముద్దాయి కావడం దురదృష్టకరం, భాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు.వాస్తవాలను మరుగున పరిచి,అవాస్తవాలతో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు లేఖ వ్రాసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు కావన్న నగ్న సత్యాన్ని సునీతమ్మ గ్రహించి మసలుకోవాలని రెడ్యం హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశం లో వైఎస్సార్ సిపీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి గూడూరు మహమ్మద్ దస్తగిరి, సోమాపురం మాజీ సర్పంచ్,దిశా జిల్లా కమిటి మాజీ సభ్యుడు యర్రగుడి శ్రీనివాసలరెడ్డి, చీపాడు మాజీ ఎంపీటీసి దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతను కలసిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు కార్మికులు



**కడప సిటీ ఆగస్టు 9 :** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట ఎంప్లాయిస్ అసోసియేషన్ 3045 కడప జిల్లా నాయకులు కడప టిడిపి మీూా రెడ్డప్ప గారి మాధవి రెడ్డి గారి ఆఫీస్ నందు టీడీపీ జోనల్ ఇంచార్జ రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి గారిని కలిసారు . విద్యుత్ కార్మికులు న్యాయమైన డిమాండ్లు పరిష్కారించాలని కోరారు.ఉపముఖ్యమంత్రు పవన్ కళ్యాణ్ మరియు మంత్రివర్యులు నారా లోకేష్ పాదయాత్ర లో ఇచ్చినటువంటి మా న్యాయమైన డిమాండ్లను అసెంబ్లీలో లేవనెత్తు వలసినదిగా కడప ఎమ్మెల్యే గారిని కోరడమైనది. సహకరించినటువంటి, ఎమ్మెల్యే గారికి మరియు జోనల్ ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి గారిని కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట ఎంప్లాయిస్ అసోసియేషన్ +- 3045 యూనియన్ తరపున వర్కింగ్ ప్రెసిడెంట్ పి రమేష్ బాబు ట్రెజరీ జి వెంకటరమణ, అడిషన్ సెక్రెటరీూా.హరిప్రసాద్, జాయింట్ సెక్రెటరీ సంజీవ్ కుమార్, భాస్కర్ మరియు మోహన్ రాజు, నిత్య పూజ తదితరులు పాల్గొన్నారు .

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన




**రైల్వే కోడూర్, ఆగస్టు 9 :** రైల్వేకోడూరు మండలం ఓబనపల్లి హరిజనవాడలో దేవరపల్లి సురేష్ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన ఉదయ్ హీలియస్ ఆసుపత్రి సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డా. ఉదయభాస్కర్ తుపాకుల, డా. లక్ష్మణప్రసాద్, డా. హారిక సూదేటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 150 మందికి పైగా రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వారికి తక్కువ ఖర్చుతో శస్త్రచికిత్సలు చేస్తామని వైద్యులు తెలిపారు. శిబిరానికి మహిళలు, వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు ఆదేశించాలి.

**మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా డిమాండ్**



**కడప, ఆగస్టు 9 :** డీఎస్సీ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సీబీఐతో విచారణ జరిపించాలని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా డిమాండ్ చేశారు. కడపలోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు విద్యార్థులు, నిరుద్యోగులు, యువత నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. డీఎస్సీ పారదర్శకంగా జరిగిందని ప్రభుత్వం చెబితే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత నిరసనలను అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, సీబీఐ విచారణకు ఆదేశించి వాస్తవాలు బయటపెట్టాలని అంజాద్ బాషా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## తపోవన ఆశ్రమానికి బుసారీ హెల్పింగ్ హాండ్స్ వికసిత ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**చిట్వేల్ జనవేళ ప్రతినిధి శంకర్ :** శ్రీశ్రీశ్రీ దత్తగిరి దత్తగిరి నారాయణ తపోవన అభయాంజనేయ స్వామి ఆశ్రమం తిమ్మాయపాలెం క్రాస్ రాపూర్ రోడ్డు చిట్వేల్ వెలసినటువంటి ఆశ్రమం కు "బుషారి హెల్పింగ్ హాండ్స్ (రెడీబుల్ )వికసిత ఫౌండేషన్" ఆశ్రమం ఆశ్రమ అభివృద్ధికి ఆశ్రమలను పెద్దలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వారికి ఫౌండేషన్ ద్వారా 18 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు వారికి వారి సంస్థకి ఎప్పుడు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేయాలని సంస్థలని సభ్యులకి వారి కుటుంబ సభ్యులకి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆలయ పీఠాధిపతి నాగేశ్వరమ్మ తెలిపారు ఈ కార్యక్రమంలో గురువులు పెద్దలు రేణుకమ్మ గారు ప్రసాద్ యాదవ్ చిన్నపరాజు,భూపతి రాజు చంద్రశేఖర్ పాల్గొన్నారు

## కిసాన్ మోర్చా అధ్యక్షులుగా దిలీప్ కుమార్



**చిట్వేల్ జనవేళ ప్రతినిధి శంకర్ :** మండలపరిధిలోని చెర్లోపల్లి వాసి అయిన యన్నారు దిలీప్ కుమార్ బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు బిజెపి రాష్ట్రమరియు జిల్లా కిసాన్ మోర్చా ఆదేశాలను అనుసరించి అన్నమయ్య జిల్లా ఇంచార్జ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం ఈ ఎన్నిక జరిగింది ఈసందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ సంస్థా గతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో వెంకటరెడ్డి సుబ్బారాయుడు సుబ్బారావు చంద్రశేఖర్ లక్ష్మి నిర్మలానందలక్ష్మి కోడూారు మండల అధ్యక్షులుసాయిశ్రీధర్ బాబు ఆచారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు పోటీకి సిద్ధంగా ఉండాలి.

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప పిలుపు**



**కడప ఆగస్టు 9. :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప పిలుపునిచ్చారు. కమలాపురం నియోజకవర్గం కీర్తిపల్లిలో నిర్వహించిన జిల్లా మహిళా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఎస్పీ మహిళలకు గౌరవం, ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్లమెంట్ ఇన్‌చార్జి డీఎస్ జయరాం, జిల్లా మహిళా కన్వీనర్ బేబీ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో మహిళా విభాగం బాధ్యతల్లో మేరీ ఫాతిమా, నల్లమ్మ, శాంతమ్మలను నియమించారు. కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ అంటే మానవసేవే మాధవసేవ : మంత్రి మహమ్మద్ ఫరూక్




**కడప ఆగస్టు 9 :** మానవసేవే మాధవసేవా అని ఆంధ్ర ప్రదేశ్ మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి మహమ్మద్ ఫరూక్ ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఫాతిమా మెడికల్ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్స్ వృత్తి అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు. ఈ వృత్తిని మానవుల సేవ కోసం ఉపయోగించాలని ఆయన తెలిపారు. సమాజంలో ఎవరిని కూడా దేవుడని అనరు ఒక్క డాక్టర్ను తప్ప. ఇలాంటి పవిత్రమైన వృత్తిలో ఉంటున్న మీరందరూ ప్రజలను దయతోను ప్రేమతోనూ జాగ్రత్తగా వైద్యం అందించి వారి ప్రేమను పొందాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాధవి రెడ్డి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్రెడ్డి లు మాట్లాడుతూ డాక్టర్స్ కు ఒక పరీక్ష ఇప్పుడు వస్తున్న ఏ ఐ టెక్నాలజీకి అనుగుణంగా కాకుండా అంతకుమించి జ్ఞానము మీరు సంపాదించుకోవాలని వారు తెలిపారు. మిమ్మల్ని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారు వాటి అనుగుణంగా మీరు సమాజానికి మేలు చేయాలని ఆయన తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో సేవచేసే వారి యొక్క ప్రేమ అభిమానాలు మీరు చూడకుంటారని దానివలన సమాజ సంక్షేమం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం డాక్టర్స్ గ్రాడ్యుయేషన్ మెమొంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ జనాబ్ సిద్ధిక్, సెక్రెటరీ కరెస్పాండెంట్ జనాబ్ జావిద్, ప్రిన్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై వైసీపీ కుట్రలను యువత తిప్పికొట్టాలి : టీడీపీ నేత శ్రీనివాసరెడ్డి




**కడప, ఆగస్టు 9 :** డీఎస్సీపై వైసీపీ చేస్తున్న రాజకీయ ఆరోపణలను యువత, ప్రజలు తిప్పికొట్టాలని టీడీపీ నేత, జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. కడప నగరంలోని ద్వారకానగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పలుమార్లు డీఎస్సీ నిర్వహించి, మెరిట్ ఆధారంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారని తెలిపారు. డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్‌లో పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు. టీడీపీ పాలనలోనే అధిక సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయని, వైసీపీ నాయకులు రాజకీయ కారణాలతో డీఎస్సీపై అపోహలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని తెలిపారు. డీఎస్సీపై వైసీపీ చేస్తున్న నిరసనలు, ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారని, దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని శ్రీనివాసరెడ్డి కోరారు.

## గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి

**ఏ ఐ బి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగన్ రాథోడ్ డిమాండ్**

**కడప, ఆగస్టు 9 :** గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలని ఏఐబిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు జగన్ రాథోడ్ డిమాండ్ చేశారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కడప కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, మౌలిక వసతుల పరంగా ఇంకా వెనుకబడి ఉన్నారని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులు సక్రమంగా వినియోగించేలా పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.గిరిజన విద్యార్థుల కోసం ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులకు భూమి హక్కులు కల్పించడంలో ప్రభుత్వం వేగం పెంచాలని కోరారు. అలాగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులు హాజరు కాకపోవడం విచారకరమని జగన్ రాథోడ్ అన్నారు. కార్యక్రమంలో పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం



**జమ్మలమడుగు ఆగస్టు 9 :** జమ్మలమడుగు మండలం ధర్మాపురం, దానవులపాడు గ్రామాలలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల అభివృద్ధి సంక్షేమం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించిన కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమాలను ఇంటింటికి తిరుగుతూ వివరించడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరేలా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలాగా పరిగెత్తిస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లికార్జున, జమ్మలమడుగు మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అంబవరం రామయ్య, క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, శివారెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, డాన్ శీను, గంగన్న, సురేష్, దేవరాజు, సత్యం, దేవా, అనిల్, దినకర్, నూకయ్య, కిరణ్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.